నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

అంజమ్మ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు



మండలకేంద్రానికి చెందిన వట్టికోటి అంజమ్మ కొంతకాలంగా అనారోగ్యానికి గురై సోమవారం సాయంత్రం మృతిచెందగా మునుగోడు మండలంలోని పలువురు నాయకులు మంగళవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థికఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ రూ.5 వేలు, కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ వార్డు సభ్యులు ముచ్చపోతుల శ్రీనివాసు రూ.5వేల ఆర్థికసాయాన్ని ఆ కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి, మండల నాయకులు దుబ్బప్రభాకర్, రేవెల్లి సైదులు, రేవెల్లి మల్లేష్, శ్రీను, సైదులు, శంకరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా రమేశ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా బీసీ అభివృద్ధి శాఖ అధికారి వి.రమేష్‌కు బాధ్యతలను అప్పగించారు.ఇంతకాలం సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డీడీగా పని చేసిన శ్రీనివాస్ పదోన్నతిపై జనగాం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వెళ్లారు. కాగా డీడీ శ్రీనివాస్ నుండి ఇన్‌చార్జి డీడీగా బీసీ అభివృద్ధి అధికారి రమేష్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. కాగా సీపీఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ,సాంఘిక సంక్షేమ శాఖ డీడీగా బాధ్యతలను అప్పగించారు. పదోన్నతి రావడంతో నేడు ఆయన తిరిగి తన మాతృసంస్థకు వెళ్లిపోయారు.

నేటి నుంచి...ఆటలకు స్వస్తి... చదువులతో కుస్తీ..!

- పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ సిద్ధం
- ఆశల పల్లకిలో ప్రభుత్వ పాఠశాలలు
- ప్రారంభం నాడే ఏకరూప దుస్తులు పంపిణీ
- మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ..
- ప్రభుత్వ పాఠశాలలో అనాదిగా తీరని స్కావెంజర్ వ్యధ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండేఎండలు.. అయినా వేసవి సెలవులు ఉదయం, సాయంత్రం ఆటలు మధ్యాహ్నం టీవీలు సెల్‌ఫోన్లు, అమ్మమ్మ, నాయనమ్మ గ్రామాలకు ప్రయాణాలు, పెళ్లిలు, ఎన్నికల హడావుడి ఇలా సరదాగా గడిపిన రెండు మాసాలు గడిచిపోయాయి. నేటి నుంచి పాఠశాలలు కళాశాలలో పున ప్రారంభం అవుతున్నాయి. వేసవి సెలవులకు ఇక స్వస్తి విద్యార్థుల బడిబాటతో ఇకపై చదువులతో కుస్తీ. విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందంటే విద్యార్థులకు వ్యాపారస్తులకు ఎక్కడలేని ఆనందం. కొంతమంది విద్యార్థులు కొత్త తరగతి గది కొత్త పాఠ్యపుస్తకాలు మరికొంతమందికి పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి వెళ్లడం ఉన్నత విద్యకు సంసిద్ధులు కావడం ఆనందానికి అవధులు లేకుండా పోతుంది. ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటికే పాఠశాలలకు విద్యార్థుల ను ఆకర్షించేందుకు రంగురంగుల కరపత్రాలు, పాఠశాలల బస్సులు సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం చేపట్టిన బడిబాటతో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇప్పటికే గ్రామాల్లో ఉన్న విద్యార్థులను తమ పాఠశాలలకు రావాలని కోరుతూ ప్రత్యేకంగా. ప్రవేట్ పాఠశాలకు పోటీపడుతూ ప్రత్యేకంగారూపొందించిన కరపత్రాలను తమ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను 10వ తరగతి ఫలితాలు సాధించిన విషయాలను సవివరంగా వివరిస్తూ ఆకర్షించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలను బలోపేత చేసేందుకు ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలను మెరుగుపరుస్తుంది. పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాం అందించే విధంగా చర్యలు గైకొన్నారు.



పాఠ్య పుస్తకాలు, నోటుబుక్స్ సిద్ధం

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఉచితంగా అందించేందుకు సర్వం సిద్ధం చేసింది ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాంలో అందించే విధంగా సిద్ధం చేశారు. ఉన్నత పాఠశాల 9 10 తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి 14 నోటు పుస్తకాలు 6 7 8 విద్యార్థులకు 8 నోటు పుస్తకాలు యూనిఫామ్ అందించేందుకు సిద్ధం చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించేందుకు ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపధ్యాయులు పాఠశాలలకు తీసుకెళ్లి సిద్ధంగా ఉంచారు.జిల్లాలో మొత్తం 1,483 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1,126 ప్రాథమిక,128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో మొత్తం 93వేలకు పైగా విద్యార్థులు విద్యాభ్యాసం. చేస్తున్నారు. వీరిలో 54వేల మందికి పైగా బాలికలే ఉన్నారు. మండలంలో మొత్తం 50 పాఠశాలలు ఉండగా అందులో 11 జిల్లా పరిషత్ మీద పాఠశాలలు 37 ప్రాథమిక పాఠశాలలో రెండు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆశల పల్లకిలో ప్రభుత్వ పాఠశాలలు గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుశాతాన్ని పరిగణలోకి తీసుకొని రేషనలైజేషన్ చేపట్టాల్సిన ప్రభుత్వాలు చేపట్టకుండా ఉపాధ్యాయుల సర్దుబాటు బదిలీలు పదోన్నతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులకు గురైన ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రభుత్వం వాటికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆశల పల్లకిలో ఉపాధ్యాయులు ఉన్నారు. ఇప్పటికే ఆ దిశగా బదిలీలు పదోన్నతులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ప్రారంభం నాడే ఏకరూప దుస్తులు పంపిణీ

మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ

పాఠశాలల ప్రారంభం మొదటి రోజే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫామ్ అందించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా ఎలాంటి ఫీజు లేకుండా పూర్తిస్థాయిలో విద్యానందించడమే లక్ష్యంగా సర్వం సిద్ధం చేశామన్నారు.. పదవ తరగతి విద్యార్థు లకు పాఠశాల ప్రారంభం నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించి వ్యక్తిగత శ్రద్ధ కనబరిచే విధంగా ప్రణాళిక రూపొందించమన్నారు. ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు ఆయా పాఠశాల ప్రాంగణాల్లో పాఠ్యపుస్తకాలు పాఠశాల సామాగ్రిని క్రయవిక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలలో అనాదిగా తీరని స్కావెంజర్ వ్యధ

ప్రభుత్వ పాఠశాలలో మౌలికవసతుల కల్పనలో భాగంగా ప్రతి పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించారు.నీటి వసతి కోసం గ్రామ పంచాయతీల ద్వారా నల్లాకనెక్షన్ ఇచ్చారు వీటి నిర్వహణ బాధ్యత కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామాల్లో అంతంత మాత్రమే ఉన్న గ్రామ పంచాయతీసిబ్బంది పాఠశాలలో నిత్యం శుభ్రం చేయడం సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేయడం ఇబ్బందికరంగా మారింది.దీంతో పాఠశాల ప్రారంభమైన నుంచి తాళాలు వేసే వరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు తరగతి గదులు శుభ్రపరచుకోవడం, మరుగుదొడ్లను శుభ్రపరచడం, పాఠశాలలకు తాళాలు వేసుకోవడం తలకు మించిన భారంగా మారింది. దీంతో కొంతమంది ఉపాధ్యాయులు ఇప్పటికే తమ సొంత డబ్బులతో ప్రయివేట్‌వ్యక్తుల ద్వారా పనిచేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యను పరిష్కరించి శాశ్వత మార్గాలు చేపడతామని హామీ ఇచ్చారు.

అనుమతుల్లేని పాఠశాలను రద్దు చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్నటువంటి ఎస్‌పిఆర్ పాఠశాలను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత వెంకటేశ్వర కళాశాల ఆవరణలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్నటువంటి ఎస్‌పిఆర్ పాఠశాల ముందు విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపల్ సెక్రటరీ, డీఈఓ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను ఏర్పాటు చేసుకొని విద్యార్థుల నుంచి అధిక ఫీజులు తీసుకొని పాఠశాలను అక్రమంగా నడుపుతున్నారని కొంతమంది విద్యాశాఖ అధికారులు ఇలాంటి ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంతో కుమ్మక్కై విచ్చలవిడిగా సౌకర్యాలు లేకుండానే అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబర్ 46 ప్రకారం నిర్వాహకులు అన్ని రకాల అనుమతులు తెచ్చుకొని పాఠశాలను నడపాలని అన్నారు. లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, డివిజన్ కార్యదర్శిలు బుడగ వెంకటేష్, ఏబీవీపీ జిల్లా నాయకులు అఖిల్, ఆకాష్, వైయస్సార్ విద్యార్థి సంఘం నాయకులు సిరాజ్ ఖాన్, విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కే బాబు రామ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్, తదితర విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు

- గంజాయి విక్రయించినా, సేవించినా కఠినచర్యలు తీసుకుంటాం
- డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణ, మండల డివిజన్ పరిధిలో ఆకతాయల ఆగడాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. ప్రధానంగా రోడ్లపై గొడవలు చేయడం ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఈ మధ్య జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రధానంగా గంజాయి మత్తులో ఉండి ఇలాంటి గొడవలు చేసుకుంటున్నారని గంజాయి రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనవసరంగా యువకులు గుమిగూడి ఉంటే అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలని సూచించారు. మహిళలను, అమ్మాయిలను వేధించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రోడ్ ప్రమాదంలో అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు ప్రమాదాల హాట్స్పాట్ ను గుర్తించమని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా రోడ్లపై తోపుడు పండు పెట్టేవారు, ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకుండ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ కు ఒక అడుగు ముందుకు వచ్చిన కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలోని దుకాణాలు హైవే రోడ్‌పై ఉన్న ధాబాలు హొటల్లు రాత్రి 11 గంటల లోపు మూసివేయాలని సూచించారు. ఆ తర్వాత షాపులు, హోటళ్లు తెరిచి ఉంటే చర్యలు తప్పవన్నారు. అత్యవసరం తప్ప పదకొండు గంటల తర్వాత యువకులు, ఇతరులు ఎవరూ రోడ్లపైకి రావద్దని అలా వస్తే చట్ట పరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గుట్కా నిషేధం ఉందని విక్రయించినా, రవాణా చేస్తే కేసులు చేస్తామని అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి విషయాలపై సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐలు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు రాంబాబు, శేఖర్, నరేశ్, విజయ్ కుమార్, రవి కుమార్, శ్రీను నాయక్, శోభన్ బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన మేడవరపు భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం జరిగిన వారి దశదినకర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు.మృతుని చిత్రప టానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
- కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ మండల, పట్టణంతో పాటూ అడవిదేవులపల్లి మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు సుమారు రూ.41లక్షల విలువ గల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందచేసి మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పేదలను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, తహసీల్దార్లు హరిబాబు, సురేష్‌కుమార్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మంద సైదులు, గున్‌రెడ్డి బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో అడ్మిషన్లకు ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దవూర



2024-25 విద్యా సంవత్సరానికి గాను గిరిజన మినీ బాలికల గురుకుల పాఠశాల పెద్దవూరలో ఖాళీగా ఉన్న అడిషన్ల కొరకు విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు లైజన్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దవూర మండలం కేంద్రంలోని గిరిజన మిని గురుకుల బాలికల పాఠశాలలో ఒకటవ తరగతిలో 30, రెండవ తరగతిలో 05, మూడవ తరగతిలో 02, నాలుగవ తరగతిలో 03 చొప్పున ఖాళీలు ఉన్నాయని ఇట్టి ఖాళీల యందు ప్రవేశము కోసం అర్హులైన మండలానికి చెందిన బాలికలు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు మిగిలిన బ్యాక్‌లాగ్ సీట్లకు కూడా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుకు విద్యార్థిని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలతో సంబంబంధిత మిని గురుకుల ప్రధానోపాధ్యాయులకి ఈ నెల 18 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఆ తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబవని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియ లాటరి పద్ధతి ద్వారా ఈ నెల 21న అడ్మిషన్ కమిటి సమక్షంలో ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దవూర మండలానికి చెందిన అభ్యర్థుల లేని యెడల ఇతర మండలాల అభ్యర్థులకు అవకాశం కల్పించబడునని తెలిపారు.

ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన 14 వాహనాలను మంగళవారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్ లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇట్టి వాహనాలను వేలంలో ప్రభుత్వం నిర్ణయించిన రూ.82,000 ధరకు గాను 374 శాతం అధికంగా మూడు లక్షల 7,390 రూపాయలకు అన్ని వాహనాలు వేలం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని రైతులు గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సూచించారు. మంగళవారం మండలంలోని గర్నేకుంట, చలకుర్తి, పులిచర్ల, పర్వే దుల, వెల్మగూడెం, గ్రామాల్లో రైతులకు పంటల సాగు విధానం పై అవగాహన కల్పించారు. ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారి తెలియజేయాలని తెలిపారు.పత్తి విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. భూసార పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని అన్నారు.రైతులు కూడా విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఆంజనేయులు, తనూజ, సితార, మధుకర్, రాము పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో అధికారుల తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



విత్తన దుకాణాల్లో వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను ఏడిఏ పోరెడ్డి నాగమణి తనిఖీ చేసి పిసిలు, ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. విత్తన పాకెట్లపై లేబుళ్ల ఇతర వివరాలు పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలు పక్కాగా రికార్డు నమోదు చేయాలని వ్యాపారస్తులకు సూచించారు. విత్తన ధరలు స్టాక్ వివరాలు దుకాణం ఎదుట స్టాక్ బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న దుకాణాలలో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు విత్తన ప్యాకెట్లు, రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. వీరి వెంట ఏఓ గుర్రం సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బాట.. బడిబాట

నవతెలంగాణ-చండూరు



పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట.. బడిబాటని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపద్యాయుడు చిక్కుళ్ళ రామలింగయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బడిబాట ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ రామలింగయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉన్నందున గ్రామంలోని అందరు విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్లకుండా ప్రయివేట్ పాఠశాలలకు రూ.వేలకు వేలు ఫీజులు చెల్లించి వెళ్లకుండా గ్రామ ఉన్నత పాఠశాలలో చేరి పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కోటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పారిజాతా దేవి, ఉపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు, పి గౌతమి, ఎలిజబెత్, ఎండి ఖైరుద్దీన్, ఝాన్సీ, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలోని ఆత్మకూర్(ఎస్) గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ.. తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య బాలికలసంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలానికి చెందిన విద్యార్థులు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు కు వివిధ డిమాండ్ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ కనీసం ఈ ఊర్లలో ఆటో సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. ఆత్మకూర్ (ఎస్)గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి పునరుద్ధరించాలని కోరారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమవ్వాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. డిపో మేనేజర్ శ్రీనివాసులు బస్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య జిల్లా అధ్యక్షులు ఎం శ్రీజ, ఉపాధ్యక్షులు కుసుమ శ్రీ , కోశాధికారి మనీషా, భవాని, మాధవి, అభి శ్రీ, శ్రావణి, మహేశ్వరి, అఖిల, సమీనా, లావణ్య యం. వి. ఫౌండేషన్ బాధ్యులు వి. లలిత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ముజిబ్‌ను పరామర్శించిన కౌన్సిలర్

నవతెలంగాణ-నకిరేకల్



రోడ్డు ప్రమాదంలో గాయపడిన నకిరేకల్ పట్టణం విద్యానగర్‌కు చెందిన ఆయేషా మస్జిద్ అధ్యక్షులు ఎండి ముజీబ్ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీనకిరేకల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పరామర్శించారు.

15న మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష

- ఆచార్య ఆకుల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షను జూన్ 15న నిర్వహించనున్నట్టు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరిలో వెలువరించిన నోటిఫికేషన్ అనుసరించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందవచ్చునని తెలిపారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల కేంద్రంలో పరీక్ష నిర్వహిస్తామన్నారు.

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని 26 గ్రామపంచాయతీలు, వాటి పరిధిలోని 50 అవాస గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లపై ఇంటింటికి సర్వే ప్రారంభం అయింది. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి జిల్లా కలెక్టర్ హరిచందన ఆదేశాల మేరకు తాగునీటి సర్వే చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతి కార్యదర్శులు, వ్యవసాయ, ఉపాధిహామీ, ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల అధికారులు ఇంటింటి నీటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నారు. ప్రతి రోజు 50 ఇండ్లను సర్వే చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

బడిబాటలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-తిరుమలగిరి

బడిబాట కార్యక్రమాల్లో భాగంగా మాలిపురం గ్రామంలో విద్యార్థుల నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యార్థుల తల్లి దండ్రులకు, పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ఉచితాలపై, నాణ్యమైన విద్యగురించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మార్త్యయ, కందుకూరి అంజయ్య,ఆనంద భాస్కర్,చక్రు నాయక్, గుడిపాటి నరేష్, అజయ్ కుమార్, విజయకుమార్‌లు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే

నవ తెలంగాణ-చివ్వెంల



మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ఇంటింటికి నల్లాల సర్వే నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి మొబైల్ యాప్‌లో నల్లా కనెక్షన్ వివరాలు నమోదు చేస్తున్నారు. గతంలో ఉన్న పిడబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ నల్లా కనెక్షన్‌కు సంబంధించిన వివరాలు కుటుంబ సభ్యులను అడిగి నమోదు చేస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చారు. కొంతమంది వాటిని తీసేయడంతో చాలా కుటుంబాల్లో పైపులు లేకుండా పోయాయని కార్యదర్శులు తెలిపారు. మూడు రోజుల్లో మొబైల్ యాప్‌లో నమోదు చేయడం పూర్తి చేస్తామని వెల్లడించారు.



మోగనున్న బడిగంట

- నేటినుంచి పాఠశాలలు ప్రారంభం
- శిథిలావస్థలో పలు పాఠశాల భవనాలు
- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

నవతెలంగాణ-సూర్యాపేట

నేటి(బుధవారం) నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల్లో సరదాగా గడిపిన విద్యార్థులు పుస్తకాలు, బ్యాగులు పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు, ప్రైవేట్ పాఠశాలలు వద్దు అనే నినాదంతో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఈనెల 10వ తేదీ నుండి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసారి పదోతరగతి పరీక్షా ఫలితాలలో గతంలో కంటే మెరుగైన ఫలితాలను విద్యాశాఖ జిల్లాలో సాధించింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కొన్ని చోట్ల మెరుగైన ఫలితాలు సాధించి ప్రయివేటు పాఠశాలలకు దీటుగా నిలిచారు. విద్యార్థులు చదువులలో రాణిస్తున్నప్పటికీ నేటికి పాఠశాలలో నెలకొన్న అరకొర వసతులతో పాటు ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. జిల్లాలో 695 ప్రాథమిక పాఠశాలలు, 84 ప్రాథమికోన్నత, 223 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కాగా ఇందులో కొన్ని భవనాలు కొన్ని సంవత్సరాల కిందట నిర్మించడంతో ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలో 359, ప్రాథమికోన్నత పాఠశాలలు 81, ఉన్నత పాఠశాలలోని 172 తరగతి గదులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. అదేవిధంగా 81 ప్రాథమిక పాఠశాలలు, 14 ప్రాథమికోన్నత, 67 ఉన్నత పాఠశాలలో మురుగు దొడ్లు శిథిలావస్థలో ఉన్నాయి. దాదాపుగా మొత్తంగా 400 పాఠశాలలో మంచినీటి వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. శిథిలావస్థకు చేరిన గదుల మరమ్మత్తులతో పాటు అదనంగా 400 కు పైగా గదులను నిర్మించాల్సిన అవసరం ఉన్నది. ఇది గాక వంట గదులు లేని గదులు దాదాపుగా 300 పైగా ఉన్నాయి. అదేవిధంగా 300 కు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది గాక కొన్ని పాఠశాలల్లో బాలికలు, బాలురకు కలిపి ఒకటే బాత్రూం ఉండడంతో బాలికలు ఇబ్బంది కి గురవుతున్నారు. మన బడి పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మరుగుదొడ్లు నిర్మాణం చేసి వాటిని శుభ్రం చేసే వ్యవస్థను మరువడం బాధాకారం. ఆ భాద్యతలు నేడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహిచాల్సి రావడం శోచనీయం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కోట్లాది రూపాయలు వేచ్చించి పాఠశాలలలో అన్ని వసతులు కల్పిస్తున్నప్పటికీ పాఠశాలలో ఊడ్చెపని, మరుగుదొడ్లు శుభ్రం చేసే పని మాత్రం ఉపాధ్యాయులకు తప్పడం లేదనే విమర్శలు నెలకొన్నాయి. ఈ క్రమంలో పరిశీలిస్తే పట్టణ నడిబొడ్డున 1955లో ప్రారంభించబడిన ప్రభుత్వం జూనియర్ కళాశాల నేడు శిథిలావస్థకు చేరింది. దాని పునర్నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. 50 ఏండ్లు దాటిన పాత భవనాలను కూల్చివేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ జిల్లాలో మాత్రం అది వర్తించడం లేదు. నేటికి కూడా ఎంఈఓ రెగ్యులర్ పోస్టులు మంజూరు కాలేదు. పూర్తి స్థాయి అధికారులు లేక ఇన్చార్జిల పరిపాలనలో పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా విద్యాశాఖ డిఈ ఓ ఇన్చార్జి మాత్రమే ఇక్కడ కొనసాగుతున్నారు. పూర్తిస్థాయి డీఈవో ఇంతవరకు రాకపోవడం గమనార్హం. వేసవి



సెలవులు ముగించుకొని ఎన్నో ఆశల నడుమ పాఠశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు మాత్రం అదే పాత శిథిలావస్థలో ఉన్న భవనాలు దర్శనం ఇవ్వనున్నాయి. బిక్కుబిక్కుమంటూ భయంతో ఆ పాత భవనాల్లోనే విద్యాభ్యాసం తప్పదనే బాధతో విద్యార్థులు బుధవారం నాడు పాఠశాలలో అడుగుపెడుతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా జిల్లా ఏర్పడినప్పటి నుండి పాఠశాలలో ఉన్న మౌలిక సమస్యలు ఉపాధ్యాయుల కొరత తీరకుండానే సమస్యల తిష్ట వేసి ఉన్నది. ఈ క్రమంలో ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యా బోధన జరగాలంటే ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం విద్యాశాఖ పై ఉన్నది.ఇప్పటికైనా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి జిల్లాలో పాఠశాలల భవనాలను పునర్నిర్మించి విద్యార్థులకు చదువుల బాట మార్గం సుగమం చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



కేవీపీఎస్ జిల్లా అధ్యక్షునికి జూలకంటి పరామర్శ

నవతెలంగాణ-నేరేడుచర్ల

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు మాతృమూర్తి మర్రి సుశీలమ్మ(70) సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మంగళవారం ఆమె పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సీనియర్ నాయకులు సుంకరి వెంకటేశ్వరరావు సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, అరిబండి ప్రసాద్ రావు, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి అల్వాల శ్రీధర్ మాజీ జెడ్పీటీసీ నరసింహ పాల్గొన్నారు.



చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉండాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే
- నూతన చట్టాలపై 2వ రోజు కొనసాగిన పోలీసు శిక్షణా శిబిరం

నవ తెలంగాణ-సూర్యాపేట

చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉండాలని, అవి ఉంటేనే వాటి అమలు సాధ్యమని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. నూతన చట్టాలపై బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో పోలీసులకు రెండో రోజు కొనసాగిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. అవగాహన ఉంటేనే కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చని, నేరస్తులకు శిక్షలు అమలు చేయడం సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది అందరూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్, డిటెక్టివ్ ట్రైనింగ్ సెంటర్ అధ్యాపకులు డా.సాంబ మూర్తి చట్టాలపై అవగాహన కల్పించారు.

పాఠశాలలకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల కేంద్రంలోని వనరుల కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి ఎన్ రవి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోట్ పుస్తకాలు సుమారు 15000, టెక్స్ పుస్తకాలు ఎనిమిది వేలు మొత్తం 23 వేల పుస్తకాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బుధవారం పాఠశాలల పునః ప్రారంభం రోజు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీలు, గ్రామంలోని ఉన్నత విద్యావేత్తలు, తల్లితండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించాలని పాఠశాలలో పునఃప్రారంభం పండుగ వాతావరణంలో ప్రారంభించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి, మేకల రాజశేఖర్, సీఆర్పీలు సైదయ్య వహీద్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

13న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లుగా మండల ఎంపీపీ మన రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ ఎంపీడీవో సందీప్ కుమార్ అన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి అధికారులు సర్పంచులు హాజరు కావాలని సూచించారు.

దళితులకు పట్టాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం మండల పరిధిలోని వేపల మాదారం గ్రామానికి చెందిన దళిత రైతులు తాము సేద్యం చేసుకుంటున్న భూములు కాపాడి పట్టాలివ్వాలని ఆర్డీవో శ్రీనివాస్‌కు ఎమ్మార్పీఎస్ జిల్లా నియోజకవర్గం కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం వినతిని ఇచ్చారు అనంతరం రైతులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వేపల మాదారం గ్రామంలో 141 సర్వే నెంబర్లు 40 ఎకరాల భూమి ఉందని ఆ భూమిని గత పది సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన 60 మంది నిరుపేద దళిత కుటుంబాలు బాగు చేసుకుని సేద్యం చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలోని కొంతమంది ఆ భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని దళితులను బెదిరిస్తున్నారని తెలియజేశారు. ఆ భూమిలో సేద్యం చేసుకుంటున్న రైతులకే పట్టాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చల కూరి ప్రసాద్ జిల్లా నాయకులు చింతిరియాల బాలచంద్రుడు ఎమ్మార్పీఎస్ నాయకులు రామారావు శ్రీనివాసులు చింతిరియాల నాగరాజు బండ్లరాణి ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల శాఖ అధ్యక్షుడు ఒగ్గు విశాఖ ఎం నాగరాజు నరేష్ స్వాతి జయేంద్ర గోపి రాము సైదమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు.

బడా కార్పొరేట్ల చేతిలో భారతదేశం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

బడా కార్పొరేట్ల చేతిలో భారతదేశం బందీ అయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసాపురం గ్రామంలో హుజూర్‌నగర్ జోన్ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాయివాలా అని చెప్పుకుంటూ పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఆస్తులను అమ్మి పేద, మధ్య తరగతి ప్రజలపై ఇష్టానుసారంగా పన్నులు వేస్తూ, బడా కార్పొరేట్లకు దోచిపెట్టిన మోడీ మరోమారు మిత్ర పక్షాల సహాయంతో అధికారంలోకి వచ్చారని అన్నారు. రాముని పేరుతో, కాశ్మీర్ పేరుతో దేశం అంతా ఓట్లు దండుకున్న మోడీ అయోధ్య, కాశ్మీర్‌లో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థిలు ఓడిపోయారన్నారు. గతంలో కంటే ప్రస్తుతం వామపక్షాల బలం పెరిగిందని కేరళ, తిపుర, పశ్చిమబెంగల్‌లో వామపక్షాలు బలపడుతున్నాయని అన్నారు. గత పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఇష్టానుసారంగా పాలన చేసిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్‌కే పరిమితం చేశారని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రైతురుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇల్లు, పింఛన్లు పెంపు వంటి హామీలు అమలు చేయాలని, చేయకపోతే ఎర్రజెండా అండతో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై వారి పనితీరును బట్టి ప్రజాపోరాటాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు తంగేళ్ల వెంకటచంద్ర జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పాండునాయక్, మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, బాలునాయక్, సుందర మౌళేశ్వరుడు, వ్యకాసా జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, నాయకులు, మడూరి నర్సింహ్మాచారి, తంగేళ్ల గోపరాజు, వెంగల్‌రెడ్డి నారాయణరెడ్డి, నూకల లక్ష్మీనర్సమ్మ, పారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



- మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రమా

నవతెలంగాణ-సూర్యాపేట

మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రమా డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా స్థాయి శిక్షణా తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిన రూ.3000 ఇంత వరకు కొన్ని మండలాలలో ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఈ స్కీంలను బలోపేతం చేయడానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే వారిలో 98 శాతం మంది మహిళలు సామాజికంగా వెనుకబడిన, అట్టడుగు వర్గాలకు చెందిన వారే ఉన్నారని వీరికి ఎలాంటి సాంఘిక భద్రత లేదని తెలిపారు. ఇచ్చే గౌరవ వేతనం పది నెలలకు మాత్రమేనని వంటకు కావలసిన మౌలిక వసతులు కల్పించకుండా పథకం నీరుగారిచే విధంగా చేస్తున్నారని ఆమె విమర్శించారు. గుడ్లకు అదనపు బడ్జెట్ ఇవ్వాలని పేర్కొన్నారు. కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలన్నారు. బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అవసరమైన గ్యాస్ ను ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని ఆమె అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మీ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ పాఠశాలలో మళ్ళీ అప్పులు తెచ్చి పిల్లలకు వండి పెట్టాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పెంచిన10000 వేతనాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే మధ్యాహ్న భోజన కార్మికులను నెల నెల బిల్లులు ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా నెల నెల వేతనాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కే వరలక్ష్మి, సంకోజు గీత, తిరుపతమ్మ, జిల్లా నాయకులు ఉప్పమ్మ, దాసు రుద్రమ్మ, మంగమ్మ, సరస్వతి, పిట్టల నాగమణి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బస్‌సౌకర్యం కల్పించండి

- డిపోమేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన బాలికలు



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్(ఎస్) మండలంకు నేటికి కూడా బస్ సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల్లో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మండలం లో చుట్టు పక్కన ఉన్న గ్రామాల నుండి వచ్చే విద్యార్థినులు బస్ సౌకర్యంలేక చదువు దూరం అయ్యో పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య బాలికల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో మంగళవారం వారు స్థానిక ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాసులకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీసం ఊర్లలో ఆటో సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమవ్వాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు బస్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య జిల్లా అధ్యక్షులు ఎం శ్రీజ, ఉపాధ్యక్షులు కుసుమ శ్రీ , కోశాధికారి మనీషా, భవాని, మాధవి, అభి శ్రీ, శ్రావణి, మహేశ్వరి, అఖిల, సమీనా, లావణ్య యం. వి. ఫౌండేషన్ బాధ్యులు వి. లలిత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో వర్కర్స్‌ను నియమించాలి

- ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పాఠశాలలలో వెంటనే వర్కర్స్‌ను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలలో కేంద్రప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా స్కావేంజెర్స్‌ను నియమించగా, కరోనా సమయంలో నాటి రాష్ట్ర ప్రభుత్వం వారిని తొలగించడం జరిగిందని తెలిపారు. కానీ నేటి వరకు కూడా మళ్ళీ తిరిగి నియమించలేదని పేర్కొన్నారు. వారి భాధ్యతలను గ్రామ పంచాయతీ వర్కర్స్ కు అప్పగించినప్పటికీ వారు ఏనాడు సరిగా పాఠశాలలు శుభ్రం చేయడానికి రావడం లేదని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి విద్యారంగం పట్ల సానుకూల దృక్పథం తో ఉన్నారని అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కోట్లాది రూపాయలు వేచ్చించి పాఠశాలలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని ఇది హర్షనీయమే అని పేర్కొన్నారు. కానీ అన్ని వసతులు కల్పిస్తున్నప్పటికీ, పాఠశాలలో ఊడ్చెపని, మరుగుదొడ్లు శుభ్రం చేసే పని ఉపాధ్యాయులకు తప్పడం లేదని పేర్కొన్నారు. బుధవారం నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల శ్రేయస్సును కాంక్షించి వెంటనే ప్రతి పాఠశాలలో ఒక వర్కర్ ను నియమించి ప్రభుత్వ పాఠశాలల భలోపేతం చేయాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆయన విజ్ఞప్తి చేశారు.

23న మల్సూర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం

నవతెలంగాణ-నూతనకల్



తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధుడు, కల్లుగీత కార్మిక సంఘ ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మండల తొలి మాజీ జెడ్పీటీసీ తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 23న నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 23న మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంలో గీతా కార్మిక నాయకులు విద్యార్థులు మేథావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు తొట్ల ప్రభాకర్ నాయకులు రమేష్ లింగయ్య రాములు గురవయ్య పాల్గొన్నారు.

ప్రజాదరణను ఓర్వలేకనే సామేలుపై ఆరోపణలు

నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదారణను చూసి ఓర్వలేకే కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని, అలా చేస్తే సహించేది లేదని అర్వపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజు అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం మండలంలోని మూసి వాగు నుండి ప్రభుత్వం అనుమతితోనే ఇసుకను తరలిస్తున్నారని ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీవాల్ నిర్మాణానికి కావలసిన జిల్లా అధికారుల అనుమతితోనే నిర్వహణ కొనసాగుతుందన్నారు. కానీ కొంతమంది నాయకులు కావాలనే ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని అలా చేసని వారిని సహించేది లేదని అన్నారు.

ఏఈఓలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

ఏఈవోల మీద సస్పెన్షన్ ఎత్తివేయాలని పలువురు ఏఈవోలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని రైతు వేదికలో డివిజన్ ఏఈఓల సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ జిలుగ విత్తనాల విక్రయాల్లో ప్రమేయం లేకున్నా కూడా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ముగ్గురు ఏఈఓలు జమున, దీపిక, అరవింద్‌లను సస్పెండ్ చేయడాన్ని ఖడించారు. ఈ విషయం మీద నీస్పక్షపాతమైన విచారణ జరిపించాలని కోరారు.గ్రామాలలో వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అనుసంధానంగా ఉండేటువంటి ఏఈఓలను సస్పెండ్ చేయటం బాధాకరమని, ఏఈఓ ల సస్పెన్షన్ వెనక్కి తీసుకోవాలని కోదాడ డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ సహాయ సంచాలకులు మూర్తి రాజగోపాలరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

'అన్నదానం పుణ్యకార్యం'

నవతెలంగాణ-కోదాడరూరల్

అన్నదానం పుణ్యకార్యమని తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెక్కర చిన్నపరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలోగల అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విప్పకుంట్ల జగన్మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా గడ్డం వెంకట సూర్యరెడ్డి మిత్రమండలిచే నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గత ఏడాది కాలంగా దేవాలయానికి వచ్చే భక్తులకు నిరంతరాయంగా ప్రతి మంగళవారం అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, గడ్డం వెంకట సూర్యరెడ్డి, వాడపల్లి రవికుమార్, బాల్తు శ్రీనివాస్, నెలవారి దాతలు రంగా శ్రీను, పవన్, సుధాకర్ ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ప్రయివేట్ టీచర్లకు ఇళ్లు కేటాయించాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్



అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ఇందిరమ్మ ఇండ్లను మరియు పట్టణ పరిధిలోని కనిగిరి రామస్వామి గట్టు వద్ద ఉన్న సింగల్ బెడ్ రూమ్ ఇండ్లని కేటాయించాలని ప్రయివేట్ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ శ్రీనివాసన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ గతంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరగా తమకు న్యాయం చేస్తామన్నారని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నియోజకవర్గం అధ్యక్షుడు మన్నెం నాగరాజు యాదవ్ పయ్యావుల ప్రకాష్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి భద్రం రాజు కవిత ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగయ్య సహాయ కార్యదర్శి నవీన్ చారి కోటేశ్వరరావు రాహుల్ హేమలత కల్పన పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

ఘనంగా విప్లవ్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కాంగ్రెస్ మున్సిపల్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ్‌కుమార్‌గౌడ్ కేక్ కట్‌చేసి



స్వీట్లు పంపిణీ చేశారు. విప్లవ్ యువసేన నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు విప్లవ్‌కుమార్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన అనాజీపురం ఎంపీటీసీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని అభివృద్ధి పనుల విషయంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ కలిశారు.స్పందించిన ఎమ్మెల్యే ఎంపీటీసీ పరిధిలోని అనాజిపురం, రెడ్డినాయక్‌తండా గ్రామాలకు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లెపల్లి అశోక్, వార్డు మాజీ సభ్యులు పిట్టల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



కష్టమైనా ఇష్టంగా విధులు నిర్వహించాలి

- అధికారులు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలి
- బస్సులు ఎక్కడ అపితే అక్కడ నిలపాలి
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలను పారదర్శకంగా తీసుకెళ్లేవిధంగా అధికారులు పని చేయాలని,ప్రభుత్వాన్ని అపహాస్య పాలు చేయొద్దని ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కోరారు. మంగళవారం జెడ్పీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల నుండి కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పంటబీమా అమలుచేస్తుందని చెప్పడం తప్పితే జిల్లాలో ఏ ఒక్కరికీ పంటబీమా రాలేదన్నారు.మన రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తూందని తెలిపారు.అమ్మ కమిటీలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే తల్లిదండ్రులను తీసుకోనే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.విద్యారంగ సమస్యలు పరిష్కరం కోసం విద్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అధికారులు కష్టంతో కాకుండా ఇష్టంలో విధులు నిర్వహించాలని, ఏదైనా సమస్య వస్తే నా దృష్టికి తీసుకోవస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాలలో మొదటిస్థానంలో ఉంచే విధంగా సహకరించాలని కోరారు. పంటబీమాపై పలువు జెడ్పీటీసీలు, ఎంపీపీలు సందేహాలు అడగడంతో కలెక్టర్ హనుమంతు కే.జెండగే స్పందించి మాట్లాడారు.పంటబీమా విషయంలో ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో విధి విధానాలు ఖరారు చేస్తున్నట్టు తెలిపారు.వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న పంటబీమా పథకాలు అమలు తీరును పరిశీలించి మన రాష్ట్రంలో ఏ విధానం అమలుచేయాలని చూస్తున్నారని తెలిపారు.ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కొంత మంది రైతులు పిలిపించుకుని ప్రజాభిప్రాయసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. పంట భీమా జూన్ 15 నుంచి అగస్ట్ 15 వరకు ఉంటుందని తెలిపారు.అప్పటివరకు ప్రభుత్వ విధి విధానాలు ఖారారు చేస్తూందన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆయా మండలాలు, గ్రామాలకు కలుపుకుని మూసీపై ఉన్న బిడ్జీలను పనులు పూర్తి చేయాలని ప్రస్తుత వర్షకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందు సామాల్ మాట్లాడారు. అధికారులు రోడ్లు వేయ్యడంతో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని ఆరోపించారు. జెడ్పీ సమావేశ మందిరం చిన్నదిగా ఉందని కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీ సమావేశం ఏర్పాటు చేస్తే బాగుటుందని తెలిపారు.మోత్కూర్‌లో 30 పడకల ఆసుపత్రి పెంచేందుకు ప్రయాత్నం చేయాలని అధికారులను సూచించారు. పోస్టుమాటం కోసం రామన్నపేటకు వెళ్లాల్సి వస్తుందన్నారు.చౌటుప్పుల్ జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మాల మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో బలోపేతం కోసం ప్రభుత్వం దృష్టి కేంద్రీకరణ చేస్తున్న ఉపాధ్యాయులు అలాంటి చోరవ చూపడం లేదన్నారు. వలిగొండ ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం పూర్తిగా పడిపోయిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మొత్తం రియల్ ఏస్టెట్ రంగంలో దిగారని విద్యార్థులకు పాఠలు బోధించడం పూర్తిగా మానేశారన్నారు. తరగతి గదులలో ఎప్పుడు ఫోన్లు మాట్లాడుతూ ఉంటారని పాఠశాలలో సెల్‌ఫోన్లు మొత్తం బంద్ చేసే విధంగా కలెక్టర్, విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు. జెడ్పీ వైస్‌చైర్మెన్ బీకునాయక్ మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సెలవులలో ఉంటు జీతం తీసుకుటున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని నిజమైన అధారాలతో వస్తానని చెప్పారు. ఆలేరు జెడ్పీటీసీ, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ మాట్లాడుతూ కొలనుపాక వద్ద ఉన్న బిడ్జీ పనులు పూర్తి చేయాలని కోరారు. యాదగిరిగుట్ట జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు రోడ్డు వెడల్పు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓవర్‌హెడ్ బిడ్జి లేక అండర్‌గ్రౌండ్ బిడ్జి ఏర్పాటు చేయాలన్నారు .బస్సులు ఆలేరు బస్టాండ్ లో నిలపడం లేదన్నారు .బైపాస్ మీదుగా బస్సులు పోతున్నాయని,ఆలేరులో ప్రజలు జనగాంకు వెళ్లి రావాల్సి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం వల్ల ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చే విధంగా ఆర్‌టీసీ అధికారులు పని చేయాలని తప్ప చేడు పేరు తెచ్చే విధంగా సరైన పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం గ్రామాలకు బస్సుసర్వీసులు వేయాలని దింతో గ్రామీణా విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉంటారన్నారు. ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గంలోని చాలా గ్రామాలకు బస్సులు లేవని దీంతో ఇంటర్ చదవి విద్యార్థులు జనగాం, భువనగిరి వస్తున్నారని ఆలేరులో ఉన్న ప్రభుత్వఇంటర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. జెడ్పీటీసీలకు గౌరవవేతనం ఎంత వస్తుంది..?ఇప్పటి వరకు ఎంత వచ్చిందో తెలిపాలని అధికారులు కోరారు.

కింద కోర్చోబెట్టడం ఏ జీవోలో ఉంధ్ని
కొద్దిసేపు వాగ్వివాదం. .మరికొద్దిసేపు నవ్వులు
తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు

గత జెడ్పీ సమావేశంలో పైన కూర్చోబెట్టి ఇప్పుడు కింద కూర్చోబెట్టాలని ఏ జీవో కాపీలో ఉందో కలెక్టర్ సమాధానం చెప్పాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు డిమాండ్ చేశారు.ఇది అవమానిచ్చినట్లు అవుతుందన్నారు. వెంటనే కలెక్టర్ సమాధానం చెప్పాలని చెప్పకపోవడంతో జెడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డి కలగజేసుకుని సమాధానం చెప్పే ప్రయత్నం చేయడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ కొన్ని రోజులలో మీ పదవి కాలం పూర్తవుతుందని, 'నువ్వేంది నాకు చెప్పేది' అని అనడంతో కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది.జెడ్పీ సమావేశంలో మొత్తం జెడ్పీ చైర్మెన్‌దే ఉంటుందని, కలెక్టర్ ప్రత్యేక ఆహ్వానితులుగా మాత్రమే ఉంటారని జెడ్పీ చైర్మెన్ తెలిపారు. ఇది రాజ్యాంగంలో జెడ్పీ నిబంధనలలో ఉంటుదని ప్రత్యేక జీవోలో ఉంటుందని ఇది గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యేకు జెడ్పీ చైర్మెన్ చెప్పారు. కొద్దిసేపు వాగ్వివాదం జరిగిన అనంతరం జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ జెడ్పీ సమావేశంలో కేవలం క్యాబినెట్ ర్యాంకు ఉన్నవారు మాత్రమే డయాస్‌పై కూర్చోబెట్టాలని, ఇది గుర్తుంచుకోవాలని సూచించారు.వీరి మధ్య జరుగుతున్న వాగివ్వాదాన్ని ప్రభుత్వ విప్ సముదాయించి చెప్పారు. అనంతరం క్రీడాప్రాంగణాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు.బడిబాటలో పార్టీలకు సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులందర్ని భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్యను పెంచాలని కోరారు. .

కమ్యూనిస్టు రోజులను గుర్తు చేసుకోవాలి

జెడ్పీ కాల పరిధి ముగియనున్నదని ఇప్పటివరకు జెడ్పీ సభ్యులు, ఎంపీపీలు చేసిన సేవలను అభినందించారు.కమ్యూనిస్టు పార్టీ మీద గెలిచిన ఉప్పలమల్సూర్, నర్రా రాఘవరెడ్డి, బీఎన్.రెడ్డి లాంటి కమ్యూనిస్టుయోధులను వారు చేసిన సేవలను గుర్తుకు చేసుకోవాలన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచిన ఉప్పలమల్సూర్ ప్రజల కోరిక మేరకు సర్పంచ్‌గా కూడా పని చేశారని తెలిపారు.అదేబాటలో కుదుదుల నగేష్ రెండుసార్లు ఎమ్మెల్యే అయి జెడ్పీటీసీగా సేవలందిస్తున్నారని తెలిపారు.జెడ్పీ మీటింగ్‌లో విద్యపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

15,16వ తేదీల్లో ...

భువనగిరిలో సీపీఐ(ఎం) జిల్లా శిక్షణా తరగతులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 15,16వ తేదీల్లో భువనగిరి పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పార్టీ నాయకులతో కలిసి ఆయన కరపత్రాలు విడుదలచేశారు. అనంతరం జహంగీర్ మాట్లాడారు. శిక్షణ తరగతులకు జిల్లా కమిటీ సభ్యులు, మండలకార్యదర్శులు, మండల కార్యదర్శివర్గ సభ్యులు, మున్సిపల్ కమిటీ సభ్యులు, కార్యదర్శివర్గ సభ్యులు, శాఖల కార్యదర్శులు రెండు రోజులు తప్పకుండా క్లాసులకు హాజరుకావాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు, పార్టీ నిర్మాణంపై నిర్వహించనున్న క్లాసులకు ప్రాధాన్యతనిచ్చి మండలం, మున్సిపాలిటీ నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆకుల ధర్మయ్య అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి. పాషా, బండారు నర్సింహా, అవ్వారు రామేశ్వరి, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఉష్కాగుల శ్రీను, రమేష్, గోశిక స్వామి, బత్తుల దాసు, చీకూరి ఈదయ్య, గోశిక కరుణాకర్, మొగుదాల రాములు, బొమ్మకంటి కృష్ణ, కంచర్ల స్వామి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్‌డి.జానీ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...



భూదాన్‌పోచంపల్లిలో..


భూదాన్‌పోచంపల్లి :ఈనెల 15,16వ తేదీలలో భువనగిరి పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఉంటాయని, ఈ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల,పట్టణ కమిటీల సంయుక్త సమావేశం మండలనాయకులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం నేటికీ అందించ లేదన్నారు.ఇప్పటికైనా అందించి ఆదుకోవాలని కోరారు.భూదాన్ పోచంపల్లి మండలంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో నూటికి 99 మంది రైతులు దొడ్డు రకం వడ్లను పండిస్తారని రాష్ట్ర ప్రభుత్వమేమో సన్నరకాలకే బోనస్ ఇస్తామనడం సరికాదన్నారు.అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అన్ని వ్యవసాయ మార్కెట్లలో రైతులకు సబ్సిడీల విత్తనాలు అందించాలని కోరారు.జిల్లాలోని ముఖ్యమైన కార్యకర్తలకు ప్రస్తుత దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పులు దానికి అనుగుణంగా తీసుకోబోయే పోరాటాల గురించి కార్యకర్తలను రాజకీయంగా సిద్ధం చేయడానికి భువనగిరి పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్‌లో 15,16వతేదీలలో క్లాసులు నిర్వహిస్తు న్నామని ,ఈ క్లాసులను పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మిరియం వెంకటేశ్వర్లు బోధిస్తారని నర్సింహ తెలిపారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల్ నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, మండల, పట్టణ కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కలుకూరి భిక్షపతి, గూడూరు కృష్ణారెడ్డి, గూడూరు రాంరెడ్డి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



చేనేత సహకారసంఘం అవినీతిపై అఖిలపక్షం ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ చేనేత సహకారసంఘంలో జరుగుతున్న అవినీతిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం చేనేత సహకారసంఘం ముందు చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికసంఘం నాయకులు మాట్లాడారు.చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించకుండా వారికి తెలిసిన వారికి మాత్రమే పని కల్పిస్తున్నారని తెలిపారు. ఎవరికీ తెలియకుండా కమిటీ సభ్యులు కొత్త ఆర్డర్ ఫారాలను నమోదు చేసుకున్నారని తెలిపారు.సంఘానికి సంబంధించిన ఆస్తులను అమ్మడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. నిలదీస్తున్న కార్మికులపై దౌర్జన్యంగా అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అవినీతి అరికట్టాలని, చేనేత కార్మికులకు పని కల్పించాలని, చేనేత వృత్తిపై ఆధారపడిన కార్మికులకు నూతన ఆర్డర్ ఫారాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. సంఘంలో అవినీతి జరుగుతుందని ఇటీవల జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక స్వామి, గుర్రం నర్సింహా, కార్మికులు గోశిక బిక్షపతి, రవి, వెంకటేశం, పురుషోత్తం, వనం ధనుంజయ, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, గోశిక నర్సింహా, భాస్కర్, నరహరి, లక్ష్మయ్య, సుదర్శన్, చంద్రయ్య, శ్రీనివాస్, మారయ్య, కృష్ణ, శంకరయ్య పాల్గొన్నారు.



ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఫీజుల నియంత్రణ చట్టం ఏర్పాటుచేయాలని, అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలుచేస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ మాట్లాడారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ లేక ప్రయివేట్ పాఠశాలలు ఇష్టమొచ్చినట్టు ఫీజులు పెంచుకొని ఎల్‌కేజీ, యుకేజీ విద్యార్థుల నుండి పదివేల నుండి 20వేల వరకు వసూలుచేస్తున్నారని తెలిపారు. ఫీజుల నియంత్రణ చట్టం ఉంటే అధిక ఫీజుల దోపిడీ ఉండదన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. అక్రమంగా పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం పట్టణ అధ్యక్షులు దాసరి ప్రకాశ్, మండల నాయకులు దోనూరి శ్రావణ్, నత్తి నరేశ్, అజేందర్ ఉన్నారు.

నగదు బదిలీపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురంరాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులు విడుదల చేసి డిడిలు చెల్లించిన లబ్దిదారులకు నగదు బదిలీ ద్వారా వెంటనే అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ హన్మంతుకె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గొర్రెల పంపిణీ పథకం కొనసాగిస్తామని తమ మెనిఫెస్టోలో ప్రకటించి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అమలు చేయడంలేదని విమర్శించారు.జిల్లాలో సుమారుగా 13,700 మందికి రెండవ విడత గొర్రెలు రావాల్సి ఉండగా 347 మంది తమ వంతు వాటాధనం రూ.43,750 చొప్పున కలెక్టర్ ఖాతాలో జమచేసి నెలలు తరబడిగా ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యకం చేశారు.ప్రభుత్వ జాప్యం వల్ల విసిగిపోయిన 150 మంది లబ్దిదారులు తమ డీడీలను వాపసు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తామన్న ప్రభుత్వ హామీకి విరుద్ధంగా సంబంధింత అధికారులు డిడిలు వాపసు కొరకు ప్రత్యేక ధరఖాస్తును రూపొందించారని వివరించారు.అందుకనే ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు డీడీలు వాపసు ఇచ్చే ఆలోచన విరమించుకొని రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులు విడుదల చేసి నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని స్పష్టమైన హామీని ఇవ్వాలని,వృత్తి రీత్యా ప్రమాదాల్లో చనిపోయిన గొర్రెల మేకల పెంపకం దారులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేయాలని,50 ఏండ్లు దాటిన వారికి నెలకు రూ.5వేల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యానారాయణ,జిల్లా కమిటీ సభ్యులు జెట్ట చిరంజీవులు, ర్యాకల శ్రీనివాస్, పాక జహంగీర్, తెల్జూరి మల్లేష్, మన్నెబోయిన రాజలింగం,యాదగిరి పాల్గొన్నారు.



కంపు కొడుతున్న రైతు బజార్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరి పట్టణకేంద్రంలో ఉన్న రైతు బజార్ లో పాడైపోయిన కూరగాయలను, ఆకుకూరలను రైతుబజార్ ముఖద్వారం సమీపంలో పడేస్తున్నారు. రైతు బజార్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రైతు బజార్‌ను పరిశుభ్రంగా ఉంచాల్సిన మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారు.ఆధునికహంగులతో ప్రజలకు సౌకర్యార్థంగా ఉండాలని మార్కెట్ నిర్మాణం చేస్తే అవేవీ పట్టకుండా కనీసశుభ్రతను పాటించడం లేదు. నిత్యం ప్రజలు వందలాదిమంది రైతు బజార్‌కు వచ్చి వెళ్తుంటారు.పాడైపోయిన కూరగాయలు పడేయంతో ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడే ప్రమాదముందన్నారు.నిర్లక్ష్యానికి ప్రతీకగా రైతుబజార్‌కు సంబంధించిన అధికారులు ఉంటున్నారు. నిర్లక్ష్యాన్ని వీడి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, రైతు బజార్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మార్కెట్ పరిశుభ్రతను పాటించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

మెతుకు రాములుకు ఘననివాళి

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మెతుకు రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడారు.పాటిమట్ల గ్రామంలో నిబద్ధత కలిగిన సీపీఐ(ఎం) కార్యకర్తగా, ప్రజాసమస్యలపై జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నారని, ఎర్రజెండా పట్టి, కడవరకు కమ్యూనిస్ట్‌గా జీవించారని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి విముక్తి కోసం, నాడు జరిగిన పోటంలో ఎంతో మంది నాయలుకులు అమరులు అయ్యారన్నారు.వారి స్ఫూర్తితో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలలోకి యువత కలిసి రావాలని పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ పాటిమట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, శాఖ కార్యదర్శి, రాచకొండ కనకయ్య, మండల కమిటీ సభ్యులు కురిమిటి యాదయ్య, మెతుకు సాయిలు, కురిమిటిసోమయ్య, బండిరవి, దొండనాగరాజు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు మంగళవారం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.6 నుండి 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు, నోటుబుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జంగిటి కృష్ణ, ఎంఐఎస్ చైతన్య, ఎల్డీ ఏ.రాధిక, సీఆర్పీలు మద్దెల తిరుపతి, శ్రీనివాస్, పరశురామ్, బాబాపాల్గొన్నారు.

నేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాఠశాలల రీఓపెనింగ్, బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరుకానున్నారని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి శ్యామ సుందరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్షరాభ్యాస కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ హాజరవు తారన్నారు.అమ్మఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మెన్, సభ్యుల సహకారంతో పాఠశాలకు అనేక మౌలికవసతుల కృషికి తోడ్పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుశాతం పెంచే దిశగా ఈ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఫొటోగ్రాఫర్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం

సంస్థాన్‌నారాయణపురం మండలం ఫొటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై నిన్న జరిగిన దాడిని ఖండిస్తూ ఫొటో,వీడియో అసోసియేషన్ మండల అధ్యక్షుడు దాసరి సాయియాదవ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సాయి, ఉపాధ్యక్షులు బాలకృష్ణ,ప్రసాద్, మండల కోశాధికారి శ్రీనివాస్, సుదర్శన్, సతీష్ , నరసింహ, నవీన్, పత్యానాయక్, మల్లేష్, మహేష్, బాలకృష్ణ, ఆంజనేయులు, రవీందర్, సాగర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మోత్కూర్‌లో..

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోత్కూర్ ఫొటో, వీడియో గ్రాఫర్ల అధ్యక్షుడు చీమల వీరస్వామి ఆధ్వర్యంలో దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గుండు శ్రీనివాస్ గుడిశాల రాజయ్య కోమటి జనార్ధన్ వేణు, కూరెళ్ల విష్ణు, ఎడ్ల ప్రవీణ్, కూరెళ్ల రాజశేఖర్, తాండ్రల మహేష్, ప్రశాంత్, రాజశేఖర్, షాకీర్, శేఖరా చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్: చౌటుప్పల్ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ చంద్రశేఖర్, చింతల గణేశ్, మెట్టు రామచంద్రారెడ్డి, గంగాపురం కాటంరాజుగౌడ్, కందగట్ల కృష్ణ, వనం రుషి, రోషనగారి రాఘవేంద్రగౌడ్, కత్తుల ప్రవీణ్, భీమనపల్లి బలరామ్, బొడిగె ప్రభాకర్‌గౌడ్, పగడాల శంకర్, ఎంఎస్ఆర్.రవి, భారత మధు, నల్లంకి మహేశ్, పల్లెర్ల సుజిక్, దేశగోని రాజు, రామకృష్ణ, వంశీ, నిశాంత్, రవి పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బుధవారం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, ప్రదర్శన కార్యక్రమం జర్నలిస్టులు నిర్వహించనున్నారని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎండి కుర్షిత్‌పాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు..నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జర్నలిస్టులను కోరారు.

మొక్కు తీర్చుకున్న నారాచంద్రబాబునాయుడు వీరాభిమాని

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్‌మైసమ్మ దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు వీరాభిమాని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా విజయం సాధించి నాల్గవ సారి ముఖ్యమంత్రి అవుతున్న నేపథ్యంలో మంగళవారం నూటొక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించుకున్నాడు.ఈ సందర్భంగా దేవాలయం లో అర్చకులచే నారా చంద్రబాబు నాయుడి కుటుంబ పేరు మీద అర్చన చేయించాడు.అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ ముందుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.దేశాన్ని పాలించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు కావడం తెలుగు ప్రజలకు చాలా అభినంద నీయమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో నారా, నంద మూరి అభిమానులు దేపనాగేష్, మునుకుంట్ల నర్సింహ,బుర్ర ముత్యాలు, పబ్బు శ్రీనివాస్, యండి. సాధిక్, ముదిగొండ రమేష్, సిల్వేరు భిక్షపతి, ముదిగొండ వెంకటేశ్, రాచర్ల ఈశ్వర్,దొాడి లింగస్వామి, సత్యబోయిన మల్లేష్, గుండ్ల లింగస్వామి,చందుపట్ల సాయినేత,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం | జూన్ 12. 2024 | www.navatelangana.com

రూ. 50 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-దేవరకొండ

మాదిగ ఉద్యోగుల సమాఖ్య దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలిజాల బాలరాజు సతీమణి అనసూయకు రూ.50,500 మంగళవారం అందజేశారు. చందంపేట మండలం మురుపునూతల గ్రామానికి చెందిన బహుజన సీనియర్ కమిటీ నాయకుడు బాలరాజు కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమై, వారి సతీమణి అనసూయ ఆరోగ్య పరిస్థితి బాగాలేని స్థితిలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకరించారు.ఎంఈఎఫ్ డివిజన్ అధ్యక్షులు పులికంటి భాస్కర్ మాట్లాడుతూ ఆర్థికసాయానికి సహకరించి, మానవతాదృక్పథం కలిగిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు.రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వస్కులసత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు ముడి అంజయ్య,డివిజన్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి బాలరాజు,సీనియర్ నాయకులు నల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామీణ వైద్యులకు అండగా బీజేపీ'

నవతెలంగాణ-చండూరు

గ్రామీణవైద్యులకు బీజేపీ అండగా ఉంటుందని,గ్రామీణ వైద్యులపై దాడిని ఖండిస్తున్నామని బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం సీజన్‌వ్యాధులు విచ్చలవిడిగా ప్రబలే సమయంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దని ఐఎంఏ డాక్టర్లను కోరారు.పల్లెటూర్లలో ఏ రాత్రి ఏం జరిగినా గ్రామీణ వైద్యం దగ్గరికి పోవడమే తప్ప పేద ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళ్లరన్నారు. మీరు ఎంబీబీఎస్, ఎండీ ఇమేజ్ చేసిన వారు ఊర్లలో నర్సింగ్ పెట్టి ప్రాక్టీస్ చేయరన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సకు గ్రామీణ వైద్యులే తోడ్పాటు అందిస్తారన్నారు.గ్రామీణ వైద్యుల దగ్గరికి రైడింగ్ కు వస్తే ఊర్లలో ప్రజలు తిరగబడతారన్నారు.మీ విలువను మీరు కాపాడుకోవాలని కోరారు.ఆయన వెంట ఆ పార్టీ ఉపాధ్యక్షుడు యాదగిరి,రమేశ్‌కుమార్, రవి,ద్రోణాచారి పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు రాబట్టాలి



- **ఎమ్మెల్యే బాలునాయక్**

నవతెలంగాణ-దేవరకొండ

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు రాబట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో నియోజకవర్గంలోని ఎంఈఓలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల, కస్తూర్బా,మోడల్ స్కూల్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలో విద్యుత్, టాయిలెట్లు,ప్రహరీ నిర్మాణం, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో వేలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్వవైభవం తీసుకొస్తామన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రతి బాలికల పాఠశాలలు,కళాశాలల వద్ద ఈవ్‌టీజింగ్, అసాంఘీకకార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలికల పాఠశాలలు,కళాశాలల పరిసర ప్రాంతాలలో తన సొంత నిధులతో సీసీకెమెరాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంఈఓ మాతృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వంటకార్మికులకు గౌరవ వేతనం రూ.10వేలివ్వాలి

- **ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



మధ్యాహ్న భోజన వంటకార్మికులకు రావాల్సిన పెండింగ్ మెస్‌బిల్లులు, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మెనిఫెస్టోలో నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేసి కోడిగుడ్లు,వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేసి, నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలలకు పంపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్ కోరారు.మంగళవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయంలో ఏఓ జగన్‌కు, డీఈఓ కార్యాలయంలో ఏడీ ప్రశాంత్‌రెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టినటువంటి మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం ఇస్తామని, దానిని వెంటనే అమలు చేయాలని, మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రయివేట్‌వ్యక్తులకు అప్పగించ రాదని, కార్మికులను తొలగించరాదని, ప్రమాదబీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, కార్మికులను నాల్గో తరగతి ఉద్యోగుల గుర్తించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, అదేవిధంగా స్లాబ్‌రేటు పెంచుతూ నిత్యావసర వస్తువులన్నింటిని సరఫరా చేస్తూ పిల్లలకు పౌష్టికాహారం కింద కోడి గుడ్డను కూడా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగులవసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు సంధ్య, నిర్మల, లక్ష్మీ, అనసూర్య, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

26,27వ తేదీల్లో..కేవీపీఎస్ విజ్ఞానతరగతులు

- **ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగునాగార్జున**

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

సమాజంలో అట్టడుగున ఉన్న నిమ్న జాతులు సమగ్ర అభివృద్ధి చెందాలంటే సమాజంలో వస్తున్న మార్పులను అందుకోవాల్సిన అవసరం ఉందని, దానికోసమే విజ్ఞాన తరగతులు ఈ నెల 26, 27న నిర్వహిస్తున్నట్టు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు.మంగళవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు.దళిత , గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంక్షేమహాస్టల్ విద్యార్థులకు సరైన వసతులు, పక్కా భవనాలు లేవన్నారు. గ్రామాలలో దళితవాడల అభివృద్ధి ఆమడ దూరంలో ఉందన్నారు. వేగంగా ప్రైవేట్ రంగం విస్తరిస్తు ందని, ఆ రంగంలో రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి అవసరమనేనన్నారు.



దళిత,గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చించుటకు రెండు రోజులపాటు నిర్వహించే తరగతులకు జిల్లావ్యాప్తంగా 200 మంది కేవీపీఎస్ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. విజ్ఞాన తరగతుల వలన భవిష్యత్‌లో తీసుకోవాల్సిన ఉద్యమాలు, పోరాటాలు, సంక్షేమంపై దృష్టి పెట్టడానికి కార్యాచరణ రూపొందిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్, పుచ్చకాయల నర్సిరెడ్డి, నాయకులు కట్ట శ్రావణ్‌కుమార్, శివ, శ్రీనివాస్, సైదులు, మోహన్,నర్సింహ పాల్గొన్నారు.

ఆస్పత్రికి స్వీపరే దిక్కాయే!




- **ఐదు నెలలుగా డాక్టరే లేడు**
- **వైద్య సేవలందక ఇబ్బంది పడుతున్న రోగులు**

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని ఆయుర్వేదిక్ ఆస్పత్రిలో పూర్తి కాలం డాక్టర్‌ను నియమించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు గ్రామస్తులు వృద్ధులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్య సేవలు అందించే డాక్టర్ ఐదు నెలల కిందట పదోన్నతిపై వెళ్ళింది. పూర్తి కాలం వైద్య సేవలు అందించాల్సిన డాక్టర్‌ను నియమించకుండా ఆ శాఖ అధికారులు పక్కనే ఉన్న సర్వేల్ గ్రామానికి చెందిన యువ నాని ఆస్పత్రి డాక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది.ఇన్‌చార్జి డాక్టర్ వారానికొకసారి వచ్చి వెళ్తున్నట్టు గ్రామస్తులు, వృద్ధులు ఆరోపిస్తున్నారు.స్వీపర్ భిక్షపతి ఆస్పత్రిని తెరుస్తున్నప్పటికీ అందులో మందులు లేకపోవడం, ఉన్న కొన్ని మందులు ఏ జబ్బుకు ఏ మందు ఇవ్వాలో అతనికి తెలియకపోవడం,తెలిసినా అర్హత లేని కారణంగా ఇవ్వకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందడం లేదని పలువురు వృద్ధులు ఆరోపిస్తున్నారు. పూర్తి కాలం డాక్టర్లు నియమించాలని స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు వినతి పత్రం అందజేసిన పట్టించుకోవడంలేదని వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య ఆరోపించారు.

పూర్తికాలం డాక్టర్‌ను నియమించాలి

వృద్ధుల సంఘం అధ్యక్షులు-పాశం ధర్మయ్య



ఐదు నెలలుగా డాక్టర్ లేక పోవడంతో వైద్య సేవలందక వృద్ధులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.ఇన్‌చార్జి డాక్టరు వారానికి, పది రోజులకు ఒకసారి వచ్చిపోతున్నారు.ఆస్పత్రిలో మందులు లేవు.ఉన్నా అటెండర్ ఇవ్వలేరు.వెంటనే పూర్తి కాలం డాక్టర్లు నియమించి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి. నెలనెలా జీతాలివ్వడం లేదు.స్వీపర్‌కు ఇచ్చేదే తక్కువ జీత నెలకు రూ.5వేలు మాత్రమే.అదీ మూడునెలలకోసారి ఇస్తారు.ఎట్లా బతకాలి,కుటుంబాన్ని ఎట్ల పోషించుకోవాలి. పూర్తి కాలం డాక్టర్ లేకపోవడంతో ఆస్పత్రి తెరిచి మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండమని అధికారులు చెబుతున్నారు. రోగులు వస్తే మందులు ఇవ్వలేనాయే.. వచ్చిన వాళ్ళు తిట్టిపోబట్టే..పని భారం పెరుగుతుంటే జీత రాకపోయే.



నేటి నుంచి మోగనున్న బడిగంట

- **ముగిసిన వేసవిసెలవులు**
- **ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమాలు**

నవతెలంగాణ-తిరుమలగిరి

నిన్నటికి వేసవి సెలవులు ముగిశాయి. నేటి(బుధవారం) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 24 నుండి దాదాపు 50 రోజులపాటు మూగబోయిన బడిగంట మళ్ళీ మోగనున్నది. తిరుమలగిరి మండలంలో 06 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 01మోడల్ స్కూల్, 01 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, 35 ప్రాథమిక పాఠశాలలు, 02 ప్రాథమికోన్నత పాఠశాలలు, 06 ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలలు తెలుసుకుంటున్నందున విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇప్పటికే ఇటు ప్రభుత్వ అటు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు అడ్మిషన్ల కొరకై ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలతో ప్రైవేటు ఉపాధ్యాయులు ఊరురా ప్రచారాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫార్మ్, ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉన్నప్పటికీ.. సరైన బోధన సదుపాయాల కొరత వలన మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు వారివారి స్తోమతను బట్టి ప్రయివేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. అంతేగాక పేద వర్గాల వారు కూడా ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. తాము కూలి పని చేసైనా పిల్లలకు మంచి విద్య చెప్పించాలని తాపత్రయపడుతున్నారు.



ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం చేత సరఫరా కాబడిన పాఠ్యపుస్తకాలను మండల పరిధిలోని పాఠశాలలకు మండల విద్యాధికారి శాంతయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పాఠశాల పునఃప్రారంభం రోజు జూన్ 12వ తేదీన విద్యార్థినీ విద్యార్థులకు అందజేయాలని మండల విద్యాధికారి ఐ. శాంతయ్య ఉపాధ్యాయులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డి.శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.అశోక్ రెడ్డి,ఉపాధ్యాయులు దస్తగిరి, ఉపేందర్ సి ఆర్ పి లు కే.సత్యనారాయణ, జి.సోమేశ్, ఎల్ డి ఏ పి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

నవతెలంగాణ-కేతేపల్లి

గ్రామాలలో నెలకొన్న మంచినీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని కేతెపల్లి, కొర్లపాడు గ్రామాలలో మిషన్ భగీరథ మంచినీటి పైపులైన్ల కనెక్షన్లను మంగళవారం పరిశీలించారు. గ్రామంలో మొత్తం మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వబడిన కుటుంబాలు ఎన్ని ఉన్నాయి?కనెక్షన్ లేని కుటుంబాలు ఎన్ని ఉన్నాయో సర్వే చేసి నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు.గ్రామంలో ప్రతిఇంటికి మంచినీరందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక పాల్గొన్నారు.

కలగానే ప్రభుత్వ జూనియర్ కాలేజీ

- **జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య**

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ కలగానే మిగిలిపోతున్నదని సీపీఐ(ఎం) నాయకులు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మాణం కోసం తిరుమలగిరి పట్టణ ప్రజలు స్థలాన్ని సేకరించి అట్టి స్థలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మించాలని ప్రభుత్వానికి ఒప్పజెప్పి ఆ స్థలంలో 1984లో నాటి మంత్రి దామోదర్ రెడ్డి శంకుస్థాపన చేసి నేటికీ 30 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు కాలేజీ నిర్మాణం ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికలు రాగానే తిరుమలగిరిలో కాలేజీ, బస్టాండు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, అగ్నిమాపక కేంద్రం, తిరుమలగిరి ఎక్స్ రోడ్ నందు బస్సు షెల్టర్, మరుగుదొడ్లు, తిరుమలగిరి మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్, పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, రెవిన్యూ డివిజన్ ఈ ప్రాంత ప్రజలకు కావలసిన అనేక వనరులు వసతులు కల్పిస్తామని ఎన్నికలు రాగానే చేసిన వాగ్దానాలు కోకొల్లలు అన్నారు. తిరుమలగిరి మండల పరిసర ప్రాంత విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఆలోచించాలని, తిరుమలగిరి మండల అభివృద్ధికి అందరూ కలసి పోరాడితేనే ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలు వస్తాయన్నారు.

బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

- **జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి-వి.మాధవిలత**

నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా తేదీ 12 న బుధవారం ఉదయం 09 గంటలకు భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో సదస్సు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ ఆధ్వర్యంలో 'బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన' కోసం సదస్సు ఏర్పాటు చేశామన్నారు.సదస్సులో ప్రభుత్వఅధికారులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ కర్మాగారాల యాజమాన్యాలు, ప్రజలు పాల్గొని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలలహక్కుల పరిరక్షణ కోసం, బడీడు పిల్లలు బడిలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి



నవతెలంగాణ-పెద్దవూర

పిడుగుపాటుకు రెండు ఆవులు మృత్యువాత పడిన ఘటన నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని గెమ్యానాయక్ తండా గ్రామపంచాయతీ పరిధి లోని జగ్రాం తండ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నేనావత్ సామ్య అనే రైతు తనకు ఉన్న రెండు ఆవులను రోజులాగే పొలంలో మేపుతుండగా మధ్యాహ్నం 3గంటల సమయంలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. ఆ క్రమంలో ఒకే సారి పిడుగు పాటుకు గురై పొలంలో మేస్తున్న రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందినవి. సామ్య రైతు వ్యవసాయ మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. సుమారు రూ.90 వేల విలువ గల రెండు ఆవులు మృతి చెందడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు సామ్య కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వ్యవసాయమే ఆధారంగా బ్రతుకుతున్న తనకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు. మృతి చెందిన ఆవులను చూడడానికి చుట్టూ పక్కల గ్రామాలనుంచి తరలి వచ్చి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి వెళుతున్నారు.



శంకర్‌నాయక్‌కు జాతీయ వైద్యరత్న అవార్డు

- **నిరంతర వైద్యం.. నిరుపేదలకు సేవే లక్ష్యం**
- **లక్ష్మి విజయా పౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు**

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కుంకుడుచెట్టు తండాకు చెందిన డాక్టర్ శంకర్ నాయక్ అందిస్తున్న వైద్యసేవలు, పేదలకు సహాయ సహకారాలు, సేవలను గుర్తించిన బహుజన సాహితి అకాడమీ వారు శంకర్‌నాయక్‌ను జాతీయ వైద్య రత్న అవార్డు-2024 గాను ఎంపిక చేశారు. నల్గొండ జిల్లా పెద్దవూర మండలం కుంకుడుచెట్టు తండాలో వ్యవసాయ కుటుంబం అయిన రమావత్ భిక్షనాయక్, కమిలీ కుమారుడు శంకర్ నాయక్. చిన్నప్పటి నుంచి చదువంతా ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే కొనసాగింది. తండ్రి కష్టపడి మెడిసిన్ పూర్తి చేయించారు. ప్రభుత్వ వైద్యాధికారులుగా నియమితులై సేవలందిస్తూనే నిరుపేదలకు అందు బాటులో ఉండేవిధంగా అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా దేవరకొండ, హాలియాలో లక్ష్మివిజయ పౌండేశన్ స్థాపించి సేవా కార్యాక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. అతని సతీమణి విజయ చందంపేట మెడికల్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ విశ్రాంతి లేకుండా పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మారు మూల ప్రాంతాల్లో నివసించే పేదలు, గిరిజనులకు 24 గంటల పాటు వైద్యసేవలు అందిస్తున్నారు.

బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మెన్ మరియు బిఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని అందజేశారు. సోమవారం పశ్చిమ భారత బహుజన రచయితల జాతీయ సదస్సులో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాజస్థాన్ గోవా రాష్ట్రాలు అనుసంధానంతో మహారాష్ట్రలోని పూణే పట్టణంలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ సాంస్కృతిక భవనంలో నల్ల రాధాకృష్ణ జాతీయ అధ్యక్షులు చేతుల మీదుగా జాతీయ వైద్యరత్న అవార్డును జూన్ 10న అందుకున్నారు. అనంతరం డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ వారు తమ సేవలను గుర్తించి జాతీయస్థాయిలో వైద్యరత్న అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

అలరించిన రామావత్ రష్మిక నాట్య ప్రదర్శన

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని కుంకుడు చెట్టు తండాకు చెందిన డాక్టర్ రమావత్ శంకర్ నాయక్, విజయ కుమార్తె రశ్మిక విద్యారంగంలోనే కాకుండా కళారంగం,హెచ్‌ఎంసీ డ్యాన్స్ స్టూడియో నృత్య రంగాలలో రానిస్తోంది. దేవరకొండ పట్టణంలోని ఎస్విఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్సీలో నిర్వహించిన ఈవెంట్లో రష్మిక అద్భుతమైన నృత్య ప్రదర్శనను ప్రదర్శించింది. ఈ సందర్భంగా పలువురు ఈ చిన్నారిని అభినందించి శాలువాలతో సన్మానించారు. డాన్స్ మాస్టర్ కొండలు మాట్లాడుతూ డాక్టర్ శంకర్ నాయక్ తమలాంటి కళాకారులను ప్రోత్సహిస్తూ తమ కుమార్తెను ఇలాంటి కార్యక్రమాలు నేర్పించడం హర్షనీయమని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

సుదర్శన్ భౌతికకాయానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కూనూరు సుదర్శన్‌గౌడ్ సోమవారం ఆకస్మికంగా మృతి చెందడంతో బీజేపీ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి సుదర్శన్ మంగళవారం భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య, కాడాలి వెంకటేష్, సుర్వి హరిబాబుగౌడ్, గుండాల అంజయ్య గౌడ్, నకిరేకంటి సుదర్శన్, ఏలూరి రవి, రాజన్నగారి రమేష్, సీహెచ్.వెంకటేష్, కర్నాటి నరేష్ నేత, రాపోలు రమేష్, రచ్చ ఆనంద్, ఎం.ఐలయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్‌లోని 12వ వార్డులో శ్రీరామ్‌నగర్ కాలనీలో మంగళవారం మున్సిపల్ జనరల్ ఫండ్‌నిధులు రూ.5 లక్షలు వెచ్చించి సీసీరోడ్లు, అండర్ డ్రయినేజీ మోరీల పనులను మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీరోడ్డు నిర్మాణపనులలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని సూచించారు. మున్సిపల్ ఏఈ శ్రీరాములు నాణ్యతాపరంగా లోపాలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, చీమ్మి శివమల్లు, జూకంటి ఉప్పలయ్య, బోడపట్ల రాజు, సుంకరిరఘు, సుంకరి కృష్ణ, కాలనీవాసులు,మహిళలు పాల్గొన్నారు.



డీలర్లు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

- నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు
- రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రశీదులు భద్రపర్చుకోండి
- 'నవతెలంగాణ'తో మండల వ్యవసాయ అధికారి జానిమియా

నవతెలంగాణ-నకిరేకల్

వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇది. డీలర్లు రైతులను మోసం చేయకుండా నాణ్యమైన విత్తనాలను అమ్మాలి. రైతులు కూడా తాము కొనుగోలు చేసిన విత్తనాల రసీదులతోపాటు ఖాళీ పత్తి విత్తనాల ప్యాకెట్లు, వరి విత్తనాల బస్తాలు పంట దిగుబడి వచ్చి అమ్ముకునేంతవరకు భద్రంగా దాచి పెట్టుకోవాలని నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి ఎండి. జానీమియా రైతులకు సూచిస్తున్నారు. సోమవారం నకిరేకల్ నవతెలంగాణ ప్రతినిధి వై.శాంతికుమార్ తో ముఖాముఖి ఇంటర్వ్యూ వివరాలు.

మండలంలో గతేదాది కంటే ఈసారి సాగు విస్తీర్ణం ఏమైనా పెరుగుతుందా..?

2023 ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 18,315 ఎకరాలలో వరి, 6వేల ఎకరాలలో పత్తి, 50 ఎకరాలలో కంది పంట, మూడు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశారు ఈసారి 17,500 ఎకరాలలో వరి, 6500 ఎకరాలలో పత్తి, 10 ఎకరాలు, వేరుశనగ 60 ఎకరాలలో కందులు, 50 ఎకరాలలో పెసర్లు, 60 ఎకరాల్లో కూరగాయలు సాగవుతాయని అంచనా వేసాం.

రైతులకు ఇబ్బందులు లేకుండా విత్తనాలు అందుబాటులో ఉన్నాయా ?

నకిరేకల్ మండలానికి సంబంధించి బీటీహైబ్రిడ్ పత్తి విత్తనాలు 32,000 ప్యాకెట్లు, 450 క్వింటాళ్ల వరి అందుబాటులో ఉన్నాయి. తాటికల్ పీఏసీఎస్‌లో తృణధాన్యాల విత్తనాలు సబ్సిడీపై అందజేస్తున్నారు.

ఈ సీజన్‌లో డీలర్లకు రైతులకు ఏమైనా అవగాహనా సదస్సులు నిర్వహించారా..?

వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రెండుసార్లు డీలర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాం. అదేవిధంగా మండల పరిధిలో రైతులను అప్రమత్తం చేశాం.



విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి వివరించాం. రైతులు వ్యవసాయ శాఖ చెప్పిన జాగ్రతలను తూచా తప్పకుండా పాటించాలి.

మండలంలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలకు అనుమతులు ఉన్నాయా..?

మండలంలో 41 ఫర్టిలైజర్స్ దుకాణాలు ఉన్నాయి.అందులో 15 దుకాణాలలో ఫర్టిలైజర్స్‌తో పాటు విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తారు మిగిలిన దుకాణాలలో విత్తనాలు పురుగుమందులు మాత్రమే విక్రయిస్తారు

ఫర్టిలైజర్ దుకాణాలు ఎన్నేండ్లకోసారి రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది.

విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలు ప్రతి ఐదేండ్లకోసారి తమ లైసెన్సును రెన్యువల్ చేయించుకోవాలి. పురుగుమందులు అమ్మే దుకాణాలకు పర్మినెంట్ లైసెన్సు ఉంటుంది.

రైతులకు విక్రయించిన విత్తనాలు, పురుగుమందులు, ఫర్టిలైజర్స్ వివరాలను వ్యవసాయ శాఖకు అందజేయాల్సి ఉంటుందా..?

విత్తన డీలర్లు రైతులకు అమ్మిన విత్తనాలు ఎరువులు పురుగుమందుల వివరాలను కచ్చితంగా ఆన్‌లైన్ చేయాల్సిందే.వ్యవసాయ శాఖ కోరినప్పుడు అమ్మకం వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది.అదేవిధంగా రైతులకు విక్రయించిన విత్తనాలు పురుగుమందులు, ఫర్టిలైజర్స్ రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటాం. ఏమైనా తప్పులు ఉంటే దుకాణదారులపై చర్యలు తీసుకుంటాం.

రైతులకు మీరిచ్చే సూచనలు ఏంటి?

రైతులు విత్తనాలు విక్రయించేటప్పుడు దుకాణదారుల నుండి విధిగా రశీదు తీసుకోవాలి.పంట చేతికొచ్చి అమ్మే అంతవరకు సాగు చేసిన పత్తి, వరి విత్తనాల ప్యాకెట్లు, బస్తాలను భద్రపరుచుకోవాలి. నకిలీ విత్తనాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

విత్తన డీలర్లకు మీరిచ్చే సలహా ఏంటి?

విత్తన డీలర్లు తమ అమ్మకాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా రాయాలి.రోజువారిగా రైతులకు విక్రయించే వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలి.వివిధ విత్తన దుకాణాల్లో విత్తనాలు సరఫరా అయ్యే వివిధ మార్గాలపై ప్రత్యేకనిఘా ఉంచి కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా ప్రత్యేకంగా నిఘాపెట్టాం. విత్తనాల కృత్రిమకొరత సృష్టిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు.

మోత్కూర్ సింగిల్‌విండో చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- అవిశ్వాసానికి మద్దతుగా ఓటేసిన 9 మంది డైరెక్టర్లు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ సింగిల్ విండో చైర్మెన్ కంచర్ల అశోక్‌రెడ్డిపై వైస్‌చైర్మెన్‌తో సహా 9 మంది డైరెక్టర్లు ప్రకటించిన అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాసంపై మంగళవారం నిర్వహించిన ఓటింగ్ ఆద్యంతం హైడ్రామా, ఉత్కంఠ మధ్య సాగింది.చైర్మెన్ అశోక్‌రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, డైరెక్టర్ల సంతకాలు ఫోర్జరీ చేస్తూ నిధులు డ్రా చేస్తున్నారని 9 మంది డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటించి మే 21న యాదాద్రి డీసీవో ప్రవీణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.దీంతో జూన్ 11న ఉదయం 11 గంటలకు ఓటింగ్ నిర్వహిస్తామని డీసీవో ఉత్తర్వులు జారీ చేసి చైర్మెన్, వైస్‌చైర్మెన్‌తో తో సహా 13మంది డైరెక్టర్లకు నోటీసులు ఇచ్చారు. అవిశ్వాసంపై ఓటింగ్ సందర్భంగా క్యాంప్‌లో ఉన్న వైస్‌చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ఆకుల వెంకటేశ్వర్లు, బయ్యని చంద్రశేఖర్, జిట్ట లక్ష్మయ్య, కారుపోతుల ముత్తయ్య, బండ పద్మ, తాళ్లపల్లిస్వామి, బుశిపాక సుజాత మంగళవారం ఉదయం 10.30లోగా నేరుగా సంఘం కార్యాలయానికి చేరుకున్నారు.11 దాటినా ఓటింగ్ నిర్వహించాల్సిన డీసీవో ప్రవీణ్‌కుమార్ రాకపోవడంతో డైరెక్టర్లు ఆయనకు ఫోన్ చేయగా చైర్మెన్ అశోక్‌రెడ్డి సహకార ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తెచ్చారని, ఆర్డర్స్ కాపీ అందాల్సి ఉందని ఓటింగ్‌ను ఈనెల18కి వాయిదా వేస్తున్నట్టు చెప్పారు.దీంతో ఆగ్రహించిన డైరెక్టర్లు, కాంగ్రెస్ లీడర్లు ట్రిబ్యునల్ అధికారికంగా ఉత్తర్వులేవి ఇవ్వలేదని,చైర్మెన్‌తో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తూ డైరెక్టర్లు కార్యాలయ ఎదుట బైఠాయించి ధర్నాకు దిగగా గేటు బయట కాంగ్రెస్ లీడర్లు ఆందోళనకు దిగారు. స్టే ఆర్డర్స్ రాకున్నా ఓటింగ్ ఎలా ఆపుతారని, మీపై క్రిమినల్ కేసు పెడతామని డీసీవోను హెచ్చరించారు. 11.30 తర్వాత డీసీవో ప్రవీణ్‌కుమార్, చైర్మెన్ అశోక్‌రెడ్డి ఒకేసారి కార్యాలయానికి రావడంతో చైర్మెన్‌తో కలిసి ఎలా వస్తారని కాంగ్రెస్ లీడర్లు, డైరెక్టర్లు డీసీవోను నిలదీశారు. ఎట్టకేలకు సమావేశం జరిపి ఓటింగ్ నిర్వహించగా చైర్మెన్, డైరెక్టర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. 9 మంది డైరెక్టర్లు చేతులెత్తి అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గినట్టు డీసీవో ప్రకటించారు. సస్పెండైన ఇద్దరు డైరెక్టర్లకు ఓటింగ్‌లో పాల్గొనేందుకు నోటీసులు ఇవ్వడంపై



సహకార ట్రిబ్యునల్ వెళ్లగా ఈనెల 18 వరకు ఓటింగ్ నిర్వహించవద్దని స్టే ఇచ్చిందని, అధికార పార్టీకి కొమ్ము గాస్తూ స్టేను ధిక్కరించి ఓటింగ్ ఎలా నిర్వహిస్తారని చైర్మెన్ అశోక్‌రెడ్డి డీసీవో ప్రవీణ్‌కుమార్‌ను ప్రశ్నించారు. అవిశ్వాసం నెగ్గినట్టు డీసీవో డైరెక్టర్లతో సంతకాలు తీసుకున్నారు.కాగా అశోక్‌రెడ్డి సంతకం చేయకుండా వెళ్లిపోయారు. చైర్మెన్ అశోక్‌రెడ్డికి మద్దతు తెలిపిన ముగ్గురు డైరెక్టర్లు సామ పద్మా రెడ్డి, దేవసరి రాములు, పురుగుల మల్లయ్య గైర్హాజరయ్యారు. రెండు రోజుల్లో నూతన చైర్మెన్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ ఇస్తామని డీసీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వైస్‌చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు చైర్మెన్ రేసులో ఉన్నారు. చైర్మెన్‌తో అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ లీడర్లు అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, మోత్కూరు, అడ్డగూడూరు ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

చేపపిల్ల.. ఏమైంది..?

- నేటికీ ఖరారు కానీ టెండర్ల ప్రక్రియ
- ఆలస్యమైతే నష్టం జరుగుతుందని మత్స్యకారుల ఆవేదన
- రైతులకు మాదిరిగా నగదు బదిలీ చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చేప పిల్లలు ఉచిత పంపిణీ పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయి.గతంలో ఏప్రిల్ చివరి వారంలో ప్రకటన విడుదల చేసి, మే నెలలో టెండర్లు ఖరారు చేసేవారు. వర్షాలు కురవగానే జూన్ నుంచి ఆగస్టులోగా చేపపిల్లలను పంపిణీ చేసేవాళ్ల ఈసారి జున్ ప్రారంభమై వారం కావొస్తున్నా టెండర్ల ప్రక్రియ మొదలు కాలేదు.

సంఘాలు ఏం చెబుతున్నాయంటే..


గత ప్రభుత్వం చెరువులో పెంచుకునేందుకు చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసింది. నాణ్యత సరిగా లేక పోవడం, ఆలస్యంగా చెరువుల్లో వదలడం. కోరు కున్న రకాలను కాకుండా తక్కువ సామర్థ్యం ఉన్నది పంపిణీ చేయడంతో ఆశించిన మేర ఉత్పత్తి కావడంలేదని సహకార సంఘాల నేతలు పేర్కొంటున్నారు. చేపపిల్లల కొనుగోలుకు వెచ్చించే డబ్బులను రాయితీరూపంలో మొత్తం సంఘాలకే ఇస్తే అవసరమైనవి కొనుగోలు చేసుకుంటామని చెబుతున్నారు.

రెండు రకాలు వదులుతారు...

పూర్తిగా నీటితో నిండిన చెరువులో 15 రోజుల వయస్సు 35-40 మి.మీ. పొడువు ఉన్నవి. ఏడాది మొత్తం నీరు ఉండే పెద్ద చెరువులు, బలాశయాల్లో 15 రోజులు వయస్సు, 80-100 మీ.మీల పొడువు ఉన్నవి. నల్లగొండ జిల్లాలో నీళ్లలో వదిలే చేపలు కట్ల (బొచ్చ), రోహు, మిరిగాల, బంగారుతీగ.

జిల్లాలో మత్స్య సహకార సంఘాలు...

నల్లగొండ జిల్లాలో 249 మత్స్య సహకారసంఘాలు ఉన్నాయి.అందులో మత్స్య పారిశ్రామికసహకార సంఘలు 208, మహిళా మత్స్య సంఘాలు 26, మార్కెటింగ్ 6, లైసెన్స్‌దారుల సంఘాలు 9 ఉన్నాయి. ఈ సంఘాలలో మొత్తం 28,800 సభ్యులు ఉన్నారు.



చెరువులు.. పంపిణీ చేసిన చేపలు

నల్లగొండ జిల్లాలో చిన్నవి, పెద్దవి చెరువులు, రిజర్వాయర్లు కలిపి 1312 ఉన్నాయి.గతేడాది సెప్టెంబర్ నెలలో నీరున్న 469 చెరువుల్లో 4 కోట్లా 26 లక్షలా 67 వేలా 382 పిల్లలను వదిలారు.

ఆదేశాలు రాగానే పంపిణీ

ఎం.వెంకయ్య-జిల్లా మత్స్య శాఖ అధికారి

చేప పిల్లల పంపిణీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. ఎన్నికల కోడ్ కారణంగా టెండర్ల ప్రక్రియ ఆలస్యమై ఉంటుంది. ప్రయత్వం నుంచి ఆదేశాలు రాగానే ప్రక్రియను ప్రారంభిస్తాం.

పర్సంటేజీల పర్వాన్ని ఆపాలి

లోకనబోయిన రమణ ముదిరాజ్ - ముదిరాజ్ మత్స్యకారుల సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు

చేపల పంపిణీ సక్రమంగా జరగడం లేదు.గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చాం.పంపిణీలో లోటుపాట్లు ఉన్నాయి. మంత్రుల స్థాయి నుండి జిల్లా అధికారుల వరకు పర్సంటేజీలు తీసుకొని చేపలను పంపిణీ చేస్తున్నారు.నాణ్యమైన చేపలు అందడం లేదు. దళారి వ్యవస్థను నిషేధించాలి.రైతులకు ఇచ్చే విధంగా మత్స్యకారులకు నగదుబదిలీ చేయాలి.వాహనాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేపట్టాలి.

పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించాలి

- 1274 ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ
- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



పండుగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. మంగళవారం వబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్‌ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని పాఠశాలలు అద్దంలా మేరవాలని, మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి పాఠశాలలలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేసి పండుగ వాతవరణం కనిపించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆహ్వానించి దుస్తులు పుస్తకాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఈఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. 13వ తేదీన మందిరాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని ఏబీఎంలో అంగన్వాడీలు ఆశ వర్కర్లను ఏ అవగాహన కార్యక్రమంలో పాల్గొని విధంగా చేసి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల యొక్క లార్వాదశ గురించి వారికి అవగాహన పొందేలా తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్నిచోట్ల మస్కిటో ఫాగింగ్ జరపాలని మహిళా సంఘాల ద్వారా ఆయిల్ బాల్స్ తయారీ చేపట్టాలని దీనికొరకు తకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బడిబాట కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.కొంతమంది ఎంపీడీవోలు సరిగా స్పందిచడంలేదని పిర్యాదులు వస్తున్నాయని వారు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ విడియే కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో, తహసిల్దార్, ఎంఈఓ, ఎంపీడీవో, ఎంపీఓలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.మంగళవారం భువనగిరి అర్బన్‌కాలనీ1 వార్డు,15వ వార్డు ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు రైల్వే బ్రిడ్జి అండర్‌పాస్ సమస్యను వివరించగా తక్షణమే స్పందించారు.అర్బన్ కాలనీ వాసులకు రైల్వే గేట్ చాలా పెద్ద సమస్య అత్యవసర పరిస్థితుల్లో, ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినప్పుడు ఎలాంటి సదుపాయం లేక బాధపడుతున్నామన్నారు.చికిత్స నిమిత్తం తాత్కాలిక అంబులెన్స్ వచ్చేటట్లు టూ వీలర్ త్రీ వీలర్ వెళ్లేటట్టు సమస్యను పరిష్కారం దిశగా ఎమ్మెల్యే సంబంధిత అధికారుల బృందంతో ముఖ్య సూచనలతో రూ.24 లక్షల నిధులతో ఈ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు, ,పట్టణ యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేసిన కూనూరు సాయికుమార్ గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కునూరు సుదర్శన్ (47) సోమవారం ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్‌జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్‌గౌడ్ సుదర్శన్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడి నర్సింహా, మేడి అంజి, బొడ్డుపల్లి లింగయ్య, గోగు హరిప్రసాద్, కునూరు రాజు, కునూరు నరేష్, కడారి దేవుడు, కూనూరు సుదర్శన్, బౌకాని నరేష్, కునూరు నరహరి, రాంబాబు, కూనూరు బక్కులు, మేడి కృష్ణ, మేడి స్వామి, బొడ్డుపల్లి లింగయ్య, జెల్ల శ్రీనివాస్, వనం నర్సింహా, గోగు హరి ప్రసాద్, మేడి హరి ప్రసాద్, ఎస్కే మొహిన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎన్నికల మేనిఫెస్టో హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకలశ్రీశైలం డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని మర్యాల గ్రామంలో రైతు సంఘం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ రూ.3 లక్షల రుణం కౌలురైతులతో సహా ఎకరాకు రూ.15వేలు రైతుభరోసాగా ఇస్తామన్నారని,భూమి లేని వారికి రూ.12వేలు సంవత్సరానికి రాయితీగా ప్రకటించారన్నారు. పంటలబీమా పథకంతో పాటు నకిలీ విత్తనాలు క్రిమీసంహారక మందుల వ్యాపారం చేసే వారిపై పీడీయాక్ట్‌తో పాటు ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరలకు తోడుగా బోనసులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.అసైన్డ్‌భూముల పునరుద్దరణ భూసేకరణలో పట్టాభూములతో పాటు అసైన్డ్‌భూములకు కూడా సమానధర చెల్లిస్తామని మేనిఫెస్టోలో వాగ్దానం చేశారని తెలిపారు.వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కోతులు ,అడవిపందుల నివారణకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ సభ్యులు వెంకటేష్,నరేష్, రమేశ్, మధు, దేవేందర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

